# అల్లసాని పెద్దన

**1475-1535**

తండ్రి: చొక్కనామాత్యుడు
స్థలం: బళ్ళారి మండలంలోని దోరాల (దోర్ణాల)
బిరుదము: ఆంధ్ర కవితా పితామహుడు

## రచనలు:

- స్వారోచిషమనుసంభవము
- హరికథాసారము
- రామస్తవరాజము
- అద్వైత సిద్ధాంతము

మరియు లెక్కకు మిక్కిలి చాటు పద్యములు.

శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన కవులలో అగ్రగణ్యుడు. అష్టదిగ్గజములలో మొదటివాడు.సంస్కృతాంధ్రాలలో కవిత్వం ఎలా ఉండాలో ఒక ఉత్పల మాల కవితా రూపంలో చెప్పి రాయల చేత గండపెండేరం తొడిగించుకున్నాడు అని ప్రతీతి.ఈయన వ్రాసిన మనుచరిత్ర ఆంధ్ర సాహితీ చరిత్రలో మొట్టమొదటి ప్రబంధం అని పండితులు పరిగణిస్తున్నారు అని పినికిడి.ఈ మనుచరిత్ర కృతి అందుకొనే వేళ రాయలవారు ఇతోధికంగా సత్కరించి స్వయంగా అల్లసానివారు ఎక్కిన పల్లకీ ఎత్తారు అని చెప్పుకుంటూ ఉంటారు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈయన కవిత నిరర్గళం అని, సంస్కృతాంధ్ర పద సమ్యుతంగా ఉంటుంది అని, లోకోక్తులు లెక్కకు మిక్కిలిగా ఉంటాయి అని, స్వాభావిక వర్ణనతో కూడినది అని, పాత్ర పోషణలో అత్యంత నేర్పు ప్రదర్శించిన కవితలు అని సాహితీకారులు చెపుతూ ఉంటారు.

"పెద్దన వలె కృతి సెప్పిన పెద్దనవలె" అనే కవి చౌడప్పగారి ప్రశంస , అల్లసాని వారి కవితావైభవం గూర్చి ఒక్క మాటలో చెపుతుంది

కవిగారి ఇతర రచనలు, విశేషాలు తెలిస్తే పంపించమని విన్నపము

మీ వంశీ

Keywords: allasAni peddana, rachanalu, svArOchishamanusambhavamu, harikathAsAramu, rAmastavarAjamu, advaita siddhAntamu



PDF created with pdfFactory trial version www.pdffactory.com